www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 29 నవంబర్ 2025

5

తిరుపతి

క్లైమాక్స్‌కు.. పరకామణి కేసు

- త్వరలో ప్రభుత్వానికి సిఐడి నివేదిక
- అప్పటి టీటీడీ పెద్దల చుట్టూ బిగిస్తున్న ఉచ్చు

అప్పట్లో అలా..!

టిటిడి పరకామణిలో రవికుమార్ అనే ఉద్యోగి పనిచేసేవారు. ఆయన చేసేది చిన్న ఉద్యోగమే కానీ భారీగా ఆస్తులు సంపాదించడ పలు అనుమానాలకు తావిచ్చింది. పరకామణిని కొల్లగొట్టి ఆస్తులు కొనుగోలు చేశారన్నది ఆయనపై ఉన్న ప్రధాన ఆరోపణ. సరిగ్గా అటువంటి సమయంలోనే పరకామణిలో విదేశీ కరెన్సీ చోరీ చేస్తూ అప్పుడు విధుల్లో ఉన్న అధికారి సతీష్ కుమార్‌కు పట్టుబడ్డారు. సతీష్ కుమార్ స్వయంగా నిందితుడిని తిరుపతి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పోలీసులకు కేసు నమోదు చేశారు. అయితే అదే కేసును కొద్ది రోజుల తర్వాత రాజీ సతీష్ కుమార్ చేసుకున్నారు. ఆ కేసును వెనక్కి తీసుకోవడంతో లోక్ అదాలత్‌లో కొట్టివేశారు. కానీ ఇలా రాజీ చేసుకున్నందుకు గాను అప్పటి వైసిపి పెద్దలు రవికుమార్ ఆస్తులను కొంతవరకు స్వాధీనం చేసుకున్నారన్నది ఆరోపణ. పరకామణిలో చోరీకి సంబంధించి రవికుమార్ కొంత మొత్తం ఆస్తిని టీటీడీకి ఇవ్వగా.. మిగతా మొత్తాన్ని పెద్దలు కాజేసారన్నది ఆరోపణ. దానిపై కోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తు ప్రారంభం అయింది.

టీటీడీ పెద్దల సహకారంతో?

అప్పటి టీటీడీ పెద్దల ప్రమేయం లేకుండా.. ఈ కేసు రాజీ జరగదన్న వాదన ఉంది. అందుకే అప్పటి టీటీడీ పెద్దల చుట్టూ ఉచ్చు బిగుస్తూ వచ్చింది. అయితే ఈ కేసులో రాజీదారుడు, ఆపై ఫిర్యాదుదారుడుగా ఉన్న సతీష్ కుమార్ విచారణ ఒకసారి మాత్రమే జరిగింది. రెండోసారి విచారణకు హాజరయ్యే క్రమంలోనే సతీష్ కుమార్ అనుమానాస్పదంగా మృతి చెందారు. అయితే డిసెంబర్ 2లోగా ఈ దర్యాప్తు విచారణ పూర్తి చేయాలని కోర్టు ఆదేశాలున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైవి సుబ్బారెడ్డి విచారణకు విజయవాడలోని కార్యాలయానికి శనివారం రానున్నారు. అప్పటి టీటీడీ అధ్యక్షుడు కావడంతోనే ఆయనను విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వైవి సుబ్బారెడ్డి టీటీడీ లడ్డు కేసులో సైతం ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే వైవి సుబ్బారెడ్డి అరెస్టు ఉంటుందని ప్రచారం సాగుతోంది. అది పరకామణి కేసులో కాకుండా.. తిరుమల లడ్డు వివాదంలో అని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

మాజీ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి నోటీసులు
విచారణ చేపట్టేందుకు సిట్ సిద్ధం..
సతీష్‌కుమార్ మృతిపైనా అనుమానాలు

తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణి కేసు క్లైమాక్స్ చేరింది.. త్వరలోనే సిఐడి విచారణ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేయనుంది. హైకోర్టు ఆదేశాల మేరకు సిఐడి ఈ కేసు విచారణ చేపట్టింది. ఈ కేసును సంబంధిత హైకోర్టు పరిశీలించనుంది. దీంతో సిట్ వేగవంతంగా దర్యాప్తు చేస్తోంది. టిటిడి మాజీ అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి ఈరోజు విచారణకు హాజరు కానున్నారు. తిరుమలలో మీడియా హడావిడి అధికంగా ఉండడంతో విజయవాడలో విచారణ చేపట్టేందుకు సిట్ సిద్ధమయింది. ఇప్పటికే వైవి సుబ్బారెడ్డికి నోటీసులు అందించడంతో శనివారం ఆయన విచారణకు హాజరుకానున్నారు. దాదాపు ఈ కేసు విచారణ పూర్తయిందని తెలుస్తోంది. మధ్యలో ఫిర్యాదుదారుడు, ఆపై కేసు రాజీ చేసుకున్న సతీష్ కుమార్ అరెస్టు జరగడంతో కొద్దిపాటి జాప్యం జరిగింది. ఒకవైపు కేసు విచారణ కొనసాగుతుండగా మరోవైపు సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై కూడా ఏపీ పోలీసులు ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. పరకామణి కేసులో అసలు విషయాలు బయటకు వస్తాయని తెలిసి సతీష్ కుమార్‌ను హత్య చేశారా? లేక ఆయన ఆత్మహత్య చేసుకున్నారా? అన్నది కూడా తెలియాల్సి ఉంది.

- ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

గిరిజనులకు పట్టాలివ్వండి

ర్యాలీలో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : గిరిజనులుసాగు చేసుకుంటున్న భూమి విషయమై దౌర్జన్యం చేస్తున్న కదిరి వేలు మొదలియార్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో గోపాలకృష్ణా పురం గిరిజనులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా వచ్చి పుత్తూరు తహాశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా గోపాలకృష్ణాపురం గిరిజనుల సాగు చేసుకుంటున్న భూమిపై అక్రమంగా పట్టాలు సృష్టించి, రిజిస్ట్రేషన్ చేయించిన పుత్తూరు పట్టణానికి చెందిన కదిరివేలు మొదలియార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొర్రూరు రెవిన్యూలోని సర్వేనెంబర్ 35/2 లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని గత 50 ఏళ్లకు పైగా ఐదు మంది గిరిజనులు సాగు చేసుకుంటున్నప్పటికీ వారికి పట్టాఇవ్వకపోగా, రెవెన్యూ అధికారులు పుత్తూరు పట్టణంలోని కదిరివెలుమొదలియార్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రికార్డుల్లో మార్పు చేసి పట్టా భూమిగా చూపి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, తద్వారా కోర్టుకెళ్లి స్టే తెచ్చుకొని, గిరిజనులను భూమి నుంచి వెళ్లగొట్టడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. తక్షణమే జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి రికార్డుల్లో ఉన్న మేరకు ప్రభుత్వ భూమిని గిరిజనులకు పట్టాలిచ్చి అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలని వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. గిరిజనుల ఆందోళనకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ తక్షణమే అక్రమ పట్టాలను రద్దుచేసి సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులపై కోర్టు ద్వారా కేసులు నమోదు చేసి భయపెడుతున్న కదిరి వేలు మొదలియార్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం. సిపిఎం పుత్తూరు ప్రాంతీయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు మండలంలో గిరిజనుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్న అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజనుల భూములను, ప్రభుత్వ ఫారెస్ట్ భూములను గుట్టు చప్పుడు కాకుండా క్వారీ యజమానులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. క్వారీ పేలుళ్ల వల్ల జరిగే ప్రమాదాలలో చాలామంది తీవ్ర గాయాలు పాలవుతున్నారని, అలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే రెవెన్యూ, పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని క్వారీ యాజమాన్యాల దౌర్జన్యాలకు చెక్ పెట్టాలని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని తహాశీల్దార్ వెంకటేశ్వర్లుకి ఇచ్చి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణవనం మండల నాయకులు ముని శంకర్ దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, సుబ్రమణ్యం, పురుషోత్తం, నాగభూషణం, కాంతారావు, గోపి, గంగాధరం, రాఘవమ్మ, సుబ్బలక్ష్మి, చంగమ్మ, గిరిజనులు పాల్గొన్నారు.

యంబీయు ఆధ్వర్యంలో ఐసెట్టిక్సా-2025

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - చంద్రగిరి: కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్, మోహన్ బాబు యూనివర్సిటీ ఆధ్వర్యంలో 1వ అంతర్జాతీయ సదస్సు - ఐసెట్టిక్సా-2025 (ICETICSA-2025)ను శుక్రవారం విజయవంతంగా ప్రారంభించారు. నవంబర్ 29 వరకు కొనసాగనున్న రెండు రోజుల సదస్సులో దేశం నలుమూలలనుంచే కాక, విదేశాల నుంచి కూడా పరిశోధకులు, శాస్త్రవేత్తలు, అకాడెమీషియన్లు, పరిశ్రమ నిపుణులు పాల్గొని కంప్యూటర్ సైన్స్ రంగంలోని తాజా ఆవిష్కరణలపై చర్చించారు. ప్రముఖులు డాక్టర్ జి.రామకృష్ణ (ఐఐటి, తిరుపతి), డాక్టర్ ఆర్.సి. సరీత (సిడాక్ బెంగళూరు), డాక్టర్ రమేష్ పాలనిస్వామి (యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ సైన్సెస్, ఒమాన్ - ఆన్లైన్) ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఎడ్జ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, హ్యూమన్-కంప్యూటర్ ఇంటరాక్షన్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పెరుగుతున్న ఆసక్తిని ఇది ప్రతిబింబించింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ పి. బేబీ మారుతి, కన్వీనర్, డాక్టర్ ఎం. సౌమ్యవాణి కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి సమగ్ర మార్గనిర్దేశనం అందించి విజయవంతంగా నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణకు టిటిడి పెద్దపీట

పెట్రోలు, డీజిల్ వాహనాల స్థానంలో విద్యుత్ వాహనాలు : అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి

అధికారులతో సమీక్షిస్తున్న అడిషనల్ ఈవో వెంకటయ్య చౌదరి

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల పవిత్రత, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని పాత డీజిల్, పెట్రోల్ వాహనాల స్థానంలో విద్యుత్ వాహనాలు వినియోగంలోకి తీసుకురావడానికి టిటిడి విస్తృత చర్యలు చేపట్టినట్లు టిటిడి అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ (ఢిల్లీ) సీనియర్ కన్సల్టెంట్ ప్రతినిధులు, ఆర్టీసీ, టిటిడి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, సీఎం సూచనల మేరకు తిరుమలను సంపూర్ణ కాలుష్య రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టామని తెలిపారు. మొదటిగా తిరుపతి-తిరుమల మధ్య పూర్తి స్థాయిలో విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, తిరుమలలో నడిచే ట్యాక్సీలు, ఇతర అద్దె వాహనాలను విద్యుత్ వాహనాలతో దశలవారీగా భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఢిల్లీకి చెందిన సీనియర్ కన్సల్టెంట్ ప్రతినిధి కునాల్ జోషి వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో జరగనున్న టిటిడి బోర్డు సమావేశంలో ఈ అంశంపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో టిటిడి డీఎఫ్‌వో ఫణికుమార్ నాయుడు, విజివో సురేంద్ర, ఐటి డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లునాయుడు, రాష్ట్ర రవాణాశాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): త్వరలో నిర్వహించబోయే ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026ను విజయవంతం చేయడానికి మైక్రో ప్లాన్ సిద్ధం చేయడంతో పాటుగా శాస్త్రబద్ధంగా ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా పర్యాటక మండలి చైర్మన్ హోదాలో వెంకటేశ్వర్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్లో డిటిసి అధ్యక్షతన ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణపై అటవీ శాఖ తిరుపతి సర్కిల్ సిసిఎఫ్, జూ క్యూరేటర్ సెల్వం, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రమణ ప్రసాద్, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా, సూళ్లూరుపేట డివిజన్ ఫారెస్ట్ అధికారి హారిక సంబంధిత అధికారులతో ఫెస్టివల్ నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పులికాట్ సరస్సు పరిసర ప్రాంతాల్లో ప్రతి ఏడాది జనవరి నెలలో ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతోందని, 2026 ఫెస్టివల్ మరింత ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, సంబంధిత మండలాల తహసిల్దార్లు, మున్సిపాలిటీ, రెవిన్యూ, వ్యవసాయ, మత్స్య, డిఆర్డిఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎస్పిడబ్ల్యూ విద్యార్థినులు

ప్రజాశక్తి - క్యాంపస్ : కర్నూలు జిల్లా జోహరాపురంలో నవంబర్ 21 నుంచి 23 వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. ఇందులో ఎస్పిడబ్ల్యూ కళాశాల విద్యార్థినులు 69వ ఎపి ఇంటర్ డిస్ట్రిక్ట్ 2025-26 అండర్ -17 ఎస్ జిఎఫ్ బాలికల కబడ్డీ టోర్నమెంట్ రాణించి జాతీయస్థాయికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి తెలిపారు. కబడ్డీ పోటీలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం కళాశాలకు టీటీడీ సంస్థకు గర్వకారణమని ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని విద్యార్థినులను, ఫిజి కల్ డైరెక్టర్ సాయి సుమతిని అభినందించారు. విజేతలు ఎమ్.లిఖిత సిఇసి ద్వి.సం.రెండవ సారి ఆంధ్రప్రదేశ్ తరపున కబడ్డీ కి కెప్టెన్ గా ఎంపిక, బి.పి.లోహిత సిఇసి ద్వి.సం. 69వ ఎ పి ఇంటర్ డిస్ట్రిక్ట్ 2025-26 అండర్ -17ఎస్ జి ఎఫ్ బాలికల కరాటే ఛాంపియన్‌షిప్ 24,25 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన కరాటే పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. డి.హంపి సీనియర్ బైపి సి ద్వి. సం.కాంస్య పతకం, ఇ.సౌమ్య సి ఇ సి ద్వి. సం.కాంస్య పతకం సాధించారు.

హింస లేని సమాజం కోసం కృషి చేద్దాం

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయి లక్ష్మి

ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడుపేట పెసల గుర్రప్ప శెట్టి జూనియర్ కాలేజీలో ఐద్వా ఆధ్వర్యంలో హింస వ్యతిరేక పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కళాశాలలు, కాలనీల మహిళలకు హింసపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా నాయుడుపేట మహిళా జూనియర్ కళాశాలలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయి లక్ష్మి మాట్లాడుతూ సమాజంలో మహిళలు సృష్టికి కారకులని, మహిళకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. అటువంటి మహిళలను సినిమాల్లో, టీవీల్లో కించపరుస్తూ చూపడం వంటి వాటిని నియంత్రించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. మహిళలకు ఆత్మ రక్షణగా మహిళా విద్యార్థులు అందరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్మోహన్రావు, మహిళా టీచర్లు మండల ఐద్వా నాయకులు చంద్రకళ, సిఐటియు జిల్లా కమిటీ నాయకులు శివకవి ముకుంద, కె.విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘననివాళి

పూలే విగ్రహం వద్ద తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాళి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తిరుపతి మ్యూజిక్ కాలేజ్ సర్కిల్ వద్ద పూలే విగ్రహానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల నిర్మూలన, దిగువ కులాల ప్రజల సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘాల సమితి సమన్వయకర్త అశోక్ సామ్రాట్ యాదవ్, అధ్యక్షుడు ఆక్కినపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సాకం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - క్యాంపస్: యస్వీయూలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపస్ స్విమ్స్ సహకారంతో ఎస్వీయూ హెల్త్ సెంటర్లో బ్లడ్ డొనేషన్, మెడికల్ క్యాంప్లు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మందికి పైగా విద్యార్థులు రక్తదానం చేయగా, 70 మందికి పైగా విద్యార్థులు రక్త పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథులు ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సుధారాణి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, స్విమ్స్ వైద్య అధికారి డా. మునుస్వామి, సైకాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ శ్రీధర్ పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు భారతదేశ సామాజిక మార్పుకు ఎంతో దోహదపడినట్లు వెల్లడించారు. ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, విద్యార్థి ఉద్యమాలు అభినందిస్తూ, ఇతర విద్యార్థి సంఘాలు కూడా ప్రజా సమస్యలపై ఇదే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, వినోద్, రవి, అక్బర్, తేజ, పవిత్ర, నరసన్న, తిరుమలేష్, గీతాంజలి, శ్రీను నాయక్, భాస్కర్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్డీవోకు సిఐటియు నేతల వినతి

ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నేతలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: రుయా, స్విమ్స్ ఆసుపత్రులలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పని భారాన్ని తగ్గించాలని శుక్రవారం ఆర్డీవోకు సిఐటియు నేతలు, కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నాయకులు కె వేణుగోపాల్, సిఐటియు నగర అధ్యక్షులు పి బుజ్జి కార్మికుల సమస్యలను ఆర్డీఓకు వివరించారు. వారు మాట్లాడుతూ స్విమ్స్ ఆసుపత్రిలో కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేతనాలు పెంచకపోవడంతో చాలీచాలని జీతాలతో కుటుంబాలను వెళ్లదీస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సమ్మె సందర్భంగా ఆర్డీఓ, ఏపీఎస్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు మిగిల్చిన గడువు పూర్తి అయినందున వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్విమ్స్ కార్మికులకు శానిటేషన్ అనే పేరును తొలగించి వార్డు బాయిలుగా గుర్తించాలని సమ్మె కాలంలో పెట్టిన డిమాండ్లన్నీ నెరవేర్చాలని కోరారు. ఆ సందర్భంగా ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కూడిన యాక్సి కమిటీ ఏర్పాటు చేయడం ఆ కమిటీకి సమస్యలు వివరించడం జరిగిందని వెంటనే ఆ కమిటీ రిపోర్టులు ఆధారంగా ఈ సమస్యలన్నీ సమస్యలన్నీపరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. రుయా ఆసుపత్రిలో గతంలో 500 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పుడు 250 మంది కార్మికులు ఎంఎన్ఓలో ఎఫ్ఎన్ఓలో సార్జెంట్లు, వాటర్ మెన్లు, గార్డెన్‌లో రేడియో గ్రాఫర్లు ఇలా అనేక విభాగాలకు చెందిన వాళ్లు ఉండేవారు. నేడు ఆసుపత్రి పడకల సామర్థ్యం 1200 నుండి 1500 బెడ్ల సామర్థ్యం కలిగి ఉన్నదన్నారు. 1500 బెడ్ల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిలో పాత లెక్కల ఆధారంగా తీసుకున్న 500 పడకల ఉన్నప్పుడు 250 మంది కార్మికులు ఉన్న విధంగా తీసుకుంటే కూడా ఇప్పుడు 750 మంది కార్మికులు పనిచేయాల్సిన చోట కేవలం 83 మంది దగ్గర మాత్రమే పనిచేయించి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రుయా యాజమాన్యంతో జరిగిన చర్చల సందర్భంగా 16 మంది కొత్తగా నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్ అయినటువంటి వాళ్ళు వస్తున్నారని కనీసం కొంతైనా ఉపశమనం ఉంటుందని యాజమాన్యం తెలియజేసింది. ఆ 16 మంది కూడా వచ్చి విధుల్లో చేరిన పరిస్థితి లేదని, కంటి తడుపు చర్య కాకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా శాశ్వత పరిష్కారం చూపాలని పని భారాన్ని పూర్తిగా తగ్గించాలని తెలియజేశారు. సిబ్బంది కొరత వల్ల మహిళలకు ఆపరేషన్ సమయంలో షేవింగ్ చేయాల్సివస్తే పురుషులే సేవింగ్ చేసే దుర్భరమైన పరిస్థితి నెలకొనిందన్నారు. సమస్యల వలయంలో ఉన్న రుయా ఆసుపత్రి గురించి పట్టించుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రుయా ఆసుపత్రిలోనే కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న కార్మికులను కొత్తగా వచ్చిన పద్మావతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ భాస్కర్ నాయుడు కంపెనీ 50 సంవత్సరాలు పైబడితే ఉద్యోగాల్లో నుంచి 70 మందిని తొలగించారని, ప్రభుత్వ రిటైర్మెంట్ జీవోల ప్రకారం 60 నుండి 62 సంవత్సరాలకు పొడిగిస్తే ఇక్కడ 50 ఏళ్లకే ఇంటికి పంపించడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. వీటన్నిటిపై స్పందించిన ఆర్డిఓ సోమవారం సిమ్స్ ఆసుపత్రిలో యాజమాన్యంతో సమావేశం, రుయా ఆసుపత్రిలో యాజమాన్యంతో సమావేశమై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కార్మికులు రవి సూరి, జనార్ధన్ మునికృష్ణ కోటయ్య రవీంద్ర, రుయా ఆసుపత్రి కార్మికులు గురవయ్య, ముని చంద్ర, నరసింహులు, కాంచనమాల రాధా తదితరులు పాల్గొన్నారు.

జోనల్ మీట్ ప్రారంభం

నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభ కార్యక్రమంలో సినీ నటుడు శ్రీకాంత్, తుడ చైర్మన్ దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ, చంద్రగిరి: నారాయణ విద్యాసంస్థల అధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహిస్తున్న నారాయణ ప్రీమియర్ లీగ్ (జోనల్ మీట్)కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్, తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి జోనల్ మీట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన 30 బ్రాంచ్‌ల నుండి దాదాపు 10 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీ హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు పట్ల అభిరుచి పెంచుకోవాలని, ఇవి వారి ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. గంటా రవితేజ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ "దాదాపు 30 పైగా శాఖల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులలో ఉత్సాహం, క్రీడా స్ఫూర్తి కనిపిస్తుందని తెలిపారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పోటీతత్వం, క్రీడా స్ఫూర్తి పెరిగి, తద్వారా మానసిక,శారీరక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు. ఈ పోటీలు కేవలం విద్యార్థులలో పోటీ కోసమే కాకుండా ఐక్యత, సమైక్యతకు నిదర్శనమని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యం. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో వంటివి వంటివి మానసిక ఉల్లాసాన్ని నింపుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలకు,విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రవి మనోహరాచారి, నారాయణ పాఠశాల కార్యనిర్వహణ అధికారి కొండలరావు, ఏజీఎంలు శ్రీనివాసులు, రవీంద్ర ఫణికుమార్, ప్రిన్సిపాల్ రవికాంత్ గుప్తా, లీలాధర్, శ్రీనివాస్, ఆర్ ఐ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : నాని

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. శుక్రవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతులతో ఆయన సమావేశం అయ్యేందుకు ఆయన చిన్నగొట్టిగల్లు మండలంలో పర్యటించారు. మండల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిత్యం రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం శ్రమించడం పనిచేస్తుందని తెలిపారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పశువుల దాణా, పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్, ఎరువులు, విత్తనాలు ఇతర వస్తువులు పంపిణీ చేస్తోందన్నారు. ఎలక్షన్ సమయంలో రైతులకు ఇచ్చిన వాగ్దానం అన్నదాత సుఖీభవ పథకం ఇస్తానని తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, నవంబర్‌లో రెండు విడతలు అన్నదాత సుఖీభవ పథకం 14,000 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరిలో మరో 6000 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సమస్యలపై మండల ప్రజల నుండి అర్జీలను స్వీకరించి అర్జీలను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. పరిష్కరించే క్రమంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలన్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ ద్వారా పశువుల దాణా 465 బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ గవర్నెన్స్‌పై ఇంటింటి ప్రచారం

వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పిస్తున్న నారాయణరెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ సేవలను ప్రజల ముంగిటకు తీసుకొచ్చే డిజిటల్ గవర్నెన్స్ బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధికారి జి.వి.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, దామినేడు సచివాలయం పరిధిలో సచివాలయం సిబ్బందితో కలిసి స్థానిక ప్రజలకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్లాట్ ఫాం 9552300009పై అవగాహన కల్పించామన్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రస్తుతం 709 ప్రజాసేవలను ఇంటి వద్ద నుండి పొందే విధంగా రూపొందించారని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళకుండా ఇంటి వద్దనుండే పొందవచ్చన్నారు. దీని ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ సేవలను సమయం ఆదాతో ప్రజలు పొందవచ్చన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ ప్రాముఖ్యతను, ప్రయోజనాలను ప్రజల చేత ఉపయోగింప చేసి సేవలను ఎలా పొందాలో అవగాహన కల్పించామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ వార్డు సచివాలయ శాఖ పరిధిలోని మండలం, పట్టణ, స్థానిక సంస్థల స్థాయి అధికారులకు తగిన ఆదేశాలను ఇచ్చి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రచార కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామన్నారు.

నాగలాపురం - టిపి కోట రోడ్డుకు మహర్దశ

ప్రజాశక్తి - నాగలాపురం: మండలంలోని నాగలాపురం టి పి కోట రోడ్డుకు చాలాకాలం తర్వాత మహర్దశ కలుగనుందని సత్య వేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శుక్రవారం నాగలాపురం వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో నాగలాపురం టిపి కోట రోడ్డుకు భూమి పూజ చేసినప్పటికీ పనులు జరగలేదన్నారు. గత కొన్నేళ్లుగా అధ్వాన్న పరిస్థితులో ఉన్న ఈ నాగలాపురం చిన్న పాండూర్ రోడ్డుకు ప్రభుత్వంతో పోరాడి, 11 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. మరో 4రోజుల్లో 5 రోజుల్లో టెండర్లు పిలిచి భూమి పూజ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేస్తామన్నారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి నాగలాపురం ఆర్టీసీ రోడ్డును పునరుద్ధరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్‌గోవర్ రెడ్డి, రాజమాణిక్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ నగరి నియోజకవర్గంలోని పుత్తూరు, నగరి మున్సిపాలిటీల్లో రైతు బజార్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడుకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతు గుంట విజయబాబు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పట్టణాల్లోను కూరగాయలు పండించే రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదని తెలిపారు. అదే సమయంలో దూరాల ప్రజలకు సరసమైనధరలకు కూరగాయలు లభించడం లేదన్నారు. ఇరు వర్గాలకు న్యాయం జరగడం లేదని, దళారులమాత్రం లాభపడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తాను రెండు పట్టణాల్లోనూ రైతు బజార్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావించి మంత్రికి వివరిస్తూ సమర్పించానన్నారు. తన అభ్యర్థన మేరకు మంత్రి స్పందించి వెంటనే పుత్తూరు, నగరి పట్టణాల్లో రైతు బజార్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు.

ఎంపీ కృషితో అన్నదాన సత్రానికి అనుమతి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ, ఏర్పేడు: తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కృషి ఫలితంగా గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణానికి నేషనల్ మాన్యుమెంట్స్ అథారిటీ అనుమతి మంజూరు చేసింది. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన ఆలయమైన గుడిమల్లం శివాలయాన్ని రోజూ వేలాది మంది భక్తులు దర్శిస్తారు. ఆలయ పరిసరాల్లో అవసరమైన సౌకర్యాల విస్తరణ అత్యవసరమని, ఎంపీ గురుమూర్తి పలు మార్లు కేంద్ర ప్రభుత్వానికి, పురావస్తు శాఖకు లేఖల ద్వారా వివరించారు. ఈ మేరకు తాజాగా అన్నదాన సత్రం నిర్మాణానికి నేషనల్ మాన్యుమెంట్స్ అథారిటీ అనుమతి జారీ చేసింది. నిబంధనలతో నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు. నిర్మాణ పనులు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అమరావతి సర్కిల్ పర్యవేక్షణలో జరగాలని సూచించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు): రైతులు సుభిక్షంగా ఉండేనే దేశం సుభిక్షంగా ఉంటుందని తొట్టంబేడు మండలం టిడిపి మండల అధ్యక్షులు ఆర్పీనిల్ల మునిరాజ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పిఏసిఎస్ కార్యాలయం వద్ద రైతులకు యూరియా బస్తాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులకు ఇప్పటివరకు 144 టన్నుల యూరియా బస్తాలు ప్రభుత్వం పంపిణీ చేసిందని తెలిపారు. అలాగే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండవ విడతలో 6310 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్, పిఏసిఎస్ అధికారి చిరంజీవి రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరును జిల్లా చేయాలి.. లేదా నెల్లూరులో కలపాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరును తిరుపతి జిల్లాలోనే కొనసాగించడంతో ప్రజలు, విద్యార్థుల్లో అసంతృప్తి నెలకొంది. తాజాగా సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలను నెల్లూరు నుండి తొలగించి, తిరుపతి జిల్లాలో కలుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా ప్రాంతాల్లో ప్రజల నుండి నిరసన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో గూడూరు, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎ.ఎస్.ఎ స్టూడెంట్స్ అసోసియేషన్‌తో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గూడూరును జిల్లా చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకుడు షఫీ హరన్ తదితరులు మాట్లాడుతూ.. గూడూరును నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలి లేదా జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గూడూరు నుండి తిరుపతికి వెళ్ళాలంటే వంద కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తోందన్నారు. పేదలు వ్యయ ప్రయాసలు భరించలేరని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు భాస్కర్ గౌడ్, ఎల్.వి. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరు ప్రజా సమితి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతాం

రాష్ట్ర ప్రభుత్వం గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించేవరకు గూడూరు ప్రజాసమితి ఆధ్వర్యంలో ఉధృతంగా ఉద్యమ కార్యక్రమాలను చేపడుతామని ప్రజాసమితి నాయకులు కోడూరు మీరా రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక డివిజన్ పోస్టాఫీసు వద్ద పోస్టుకార్డుల ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించి, పోస్టుకార్డులను సీఎం అడ్రసుకు పంపేలా పోస్టుబాక్సులో వేశారు. ఈ కార్యక్రమంలో మనుబోలు సతీష్ రెడ్డి, ఆనిమెళ్ల శివకుమార్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయమే నా అభిప్రాయం : ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాశక్తి -కోట : గూడూరును జిల్లా హెడ్ క్వార్టర్స్‌గా ప్రకటించాలని, లేదా నెల్లూరు జిల్లాలో కలపాలనేది ప్రజల అభిప్రాయమే నా అభిప్రాయమని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండల పరిషత్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఆయన విచ్చేసి ప్రజల వద్ద నుండి వారి సమస్యల పట్ల అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు, అధికారులు, నాయకులు వివిధ పనుల నిమిత్తం తిరుపతి జిల్లా కేంద్రంగా కావడంతో.. ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపేందుకు అనుమతి వచ్చింది కానీ, ఈమధ్య మంత్రుల సమావేశంలో ఈ విషయం వెనక్కి వెళ్లినట్లు నిర్ధారణ చేయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కే.జయ జయ రావు, ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్, ఎంపీపీ దాసరి అంజమ్మ, తిరుపతి పార్లమెంటు మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య కళాశాల విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి పశువైద్య కళాశాల నాలుగవ సంవత్సర విద్యార్థిని ఆవలిన్ ప్రియదర్శిని హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుచున్న పౌల్ట్రీ ఎక్స్పో సదస్సులో ప్రదర్శనకు ప్రథమ బహుమతి లభించింది. సదస్సులో ఆమె "కోళ్ళ లో సంక్రమించే కోక్సిడియాసిస్ అనే వ్యాధి నివారణకు సహజ ఆహార యాజమాన్య పద్ధతులు" అను వ్యాసానికి ప్రథమ బహుమతి లభించింది. ఈ వ్యాస రచన పోటీకి దేశం నలుమూలల నుంచి మొత్తం 95 మంది పోటీ పడగా ప్రియదర్శిని ప్రథమంగా నిలవడం ఎంతో గర్వకారణమని కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ జగపతి రామయ్య ప్రసంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పశు వైద్య కళాశాల విద్యార్థి ప్రియదర్శిని జాతీయ స్థాయి విద్యార్థులతో పోటీపడి మరి ప్రథమ బహుమతి గెలుచుకోవడం కళాశాలకు, విశ్వవిద్యాలయానికి పేరు ప్రఖ్యాతలను జాతీయస్థాయిలో ఇనుమ ఇనుమడింప చేసిందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని ఆధ్యాపకులు, పరిశోధకులు, తోటి సహ విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

సివిల్ రైట్స్ డేలో సమస్యల ఏకరువు

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు, ఎస్టీ కాలనీలో శుక్రవారం తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ అధ్యక్షతన సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు కొందరు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రజలు మద్యం షాపు వల్ల ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. రెండు నెలల నుంచి వీధిలైట్లు వెలగటం లేదని, కనీసం అధికారులు మా కాలనీని సందర్శించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లు జలమయం అవుతున్నాయని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాకాలంలో పందులు, కుక్కలు మనుషులతో మమేకమైతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దార్ తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నసీం ఆలీ, ఏవో శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, అంగన్వాడి మరియు ఆశా వర్కర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి - వరదయ్యపాలెం : ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్‌ను వరదయ్యపాలెం, కేబిజి ప్యాలెస్‌లో టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. సుమారు 200 వినతుల అందాయని తెలిపారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, రెవిన్యూ, హౌసింగ్ సమస్యలపై అర్జీలు సమర్పించారు. అనంతరం శంకర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంతో గుంతలమయమైన రోడ్లకు, డ్రైనేజలకు మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, శ్రీ గాయత్రి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థి సాఖియా తబస్సుం జన్మదినం సందర్భంగా సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాసిరా, సుప్రజ, నిర్వాహకులు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక కేకేసి కాలేజ్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ వారి చే శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ ఆర్ముగం, కేకేసి కళాశాల చైర్మన్ కే కుప్పయ్య శెట్టి ప్రారంభించారు. విద్యార్థులు, కేకేసి కళాశాల సిబ్బంది మొత్తం 60 మందికి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మురుగేషన్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ రాయల్, కుప్పయ్య, కేకేసి కళాశాల వైస్ చైర్మన్ నరసింహారావు, ద్వారకనాథ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షిద్దాం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని ఆరేటమ్మ గుడి ఆవరణలో ఎండోమెంట్ ఈవో జయక్రిష్ణ ఆధ్వర్యంలో పుత్తూరు పురప్రముఖులు దాదాపు 70 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ సమాజంలో పచ్చదనం-పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, ఇదే విధంగా అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, సదాశివేశ్వర ఆలయ చైర్మన్ దిలీప్ కుమార్, పుత్తూరు పురప్రముఖులు బి.ఆర్.మురళీకృష్ణ, విక్కీ రాయల్, జి.బాబు, బి.రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పార్థిబన్, అమృతవల్లి, చిలకమ్మ, మునికుమార్ పాల్గొన్నారు.

బాలికలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి -దొరవారిసత్రం : బాలికలు వారి జీవన మనగడకోసం ప్రభుత్వం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూళ్లూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జ్యోతి కిరణ్ సూచించారు. శుక్రవారం దొరవారిసత్రం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలకు కల్పించిన హక్కుల్లో భాగంగా సంరక్షణ, విద్య, ఆరోగ్యం, భద్రత హక్కుల గురించి వివరించారు. అనంతరం విద్యార్థినిలకు వ్యాసరచన పోటీ నిర్వహించి, విజేతలకు ఎంఈఓ కృష్ణయ్య చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్వతి, సూపర్వైజర్ అంకమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మినీ రిజర్వాయర్‌ను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: వెంకటగిరి నియోజకవర్గం, డక్కలి మండలం, ఆల్తూరు పాడు మినీ రిజర్వాయర్‌ను తక్షణమే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం వెంకటగిరి పట్టణంలో సిపిఐ పార్టీ సభ్యుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు పి బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ రిజర్వాయర్ ను పూర్తి చేస్తే డక్కిలి, వెంకటగిరి మండలంలోనే కాక, ఏర్పేడు మండలంతో పాటు తిరుపతి ప్రజలకు కూడా తాగు అందించే అవకాశం ఉందన్నారు. అధికారులు గుర్తించి తక్షణమే రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని కోరారు. ప్రొఫెసర్ కె రాజశేఖర్, ప్రొఫెషర్ కె వెంకట రమణలు మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడుతున్న పార్టీ సిపిఐ అని తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, నియోజక వర్గ కార్యదర్శి పి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయులో స్పాన్సర్డ్ కేటగిరి అడ్మిషన్స్

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయులో పి.జి. కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు పేమెంట్ అండ్ స్పాన్సర్డ్ కేటగిరి అడ్మిషన్స్‌కోసం పి.జి. సెట్ 2025 లో అర్హత సాధించి ఏ కోర్సులో చేరని విద్యార్థులు అర్హులని డిఓఏ డైరెక్టర్ ఊకా రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు, కోర్సు ఫీజుతో హాజరుకావాలని తెలిపారు. ఈ కేటగిరిలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు ఎటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించదు. ఎంపిక ప్రక్రియ ర్యాంకు ప్రాధాన్యత పై ఆధారపడి ఉంటుంది. ఎం.ఏ, ఎం. కామ్, ఎం.యస్సీ కోర్సులలో అడ్మిషన్ పొందడానికి డిసెంబర్1వ తేదీన ఉదయం 10 గంటలకు డిఓఏ కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 0877-2248589 ను సంప్రదించాలన్నారు.

స్వచ్ఛ భారత్ అభియాన్‌లో ఎన్‌సిసి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎన్‌సిసి క్యాడెట్లు విపత్తు సహాయ చర్యలు, నీటి వనరులను శుభ్రపరచడం, పర్యావరణ దినోత్సవం కోసం నినాదాలను రూపొందించడం వంటి పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టులలో పాల్గొంటారని ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలాని తెలిపారు. తిరుపతి స్మార్ట్ సిటీలో నీటి సరఫరా, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, భూగర్భ పారుదల, తుఫాను నీటి పారుదల, గృహనిర్మాణం, వినోద కార్యకలాపాలకు సంబంధించిన సౌకర్యాలు, మోటారు లేని రవాణా, భద్రత వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలను చేర్చడానికి పట్టణ మౌలిక సదుపాయాల సమస్యలకు వినూత్న పరిష్కారాన్ని అందించడంలో చురుకుగా ఎన్‌సిసి పాల్గొంటుందని తెలిపారు. స్వచ్ఛ భారత్ అభియాన్లో భాగంగా ఎన్‌సిసి క్యాడెట్లచే ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

గుడిమల్లం ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఏర్పేడు: గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి వారి 2026 క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఈవో రామచంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ చైతన్య నాయుడు, టీడీపీ నేతలు మోహన్ రెడ్డి, గుడిమల్లం గ్రామస్తులు, పద్మనాభ నాయుడు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఓజిలి : తిరుపతి జిల్లా, ఓజిలి మండలం, ఆర్మేనుపాడులో జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలు తెలుసుకుంటూ, యూరియా బస్తాలు ఇచ్చారో లేదో తెలుసుకుని అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కింద పథకం వారి ఖాతాలో డబ్బులు జమ చేశారా అని అడిగి తెలుసుకొని, రైతులకు ఎప్పుడూ అందుబాటు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, ఎమ్మార్వో పద్మావతి, ఎంపీడీవో నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జయమ్మ అంత్యక్రియలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : వైసిపి మండలాధ్యక్షులు, ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల అధినేత చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి జయమ్మ అంత్యక్రియలు శుక్రవారం ముగిసాయి. ఆమె స్వగ్రామం పుల్లారెడ్డి కండ్రిగలో జయమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మదుసూదన్ రెడ్డి, ఎంపీ మద్దిల గురుమూర్తి జయమ్మ పాడిన మోసారు. శ్మశానం వరకు సాగనంపారు. అగంతకుడి దాడిలో గురువారం తెల్లవారుజామున జయమ్మ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ సంఘటన శ్రీకాళహస్తిలో పెను సంచలనంగా మారింది. పలువురు రాజకీయ ప్రముఖులు జయమ్మ హత్యను ఖండించారు. చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. హంతకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

గుంజి మహేష్‌కు ఆర్థికసాయం

ప్రజాశక్తి -కోట : కోట మండలం, విద్యానగర్ ప్రకాశం కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న గుంజి మహేష్‌కు గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సహకారంతో 5 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ బాధిత కుటుంబానికి పల్లె మల్లు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నగదును అందజేశారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోలేమని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ధనుంజయ, కిల్లా రోహిత్, బందిలి రఘురామ్, నాలూరు గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో టిడిపి నాయకులు

ప్రజాశక్తి -కోట : కోట పట్టణంలోని పలు కల్వర్టుల్లో మురికి, చెత్తతో పేరుకునిపోయి ఉండటంతో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ల మైనారిటీ నాయకులు జలీల్ అహ్మద్ మాట్లాడుతూ వర్షాలతో కల్వర్టులు పూడుకుపోవడంతో పట్టణవాసులు ఇబ్బంది పడడం చూసి కాలువలను శుభ్రం చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీలు సభ్యులు షంషుద్దీన్, దారా సురేష్ పాల్గొన్నారు.

15 రోజుల్లో పరిష్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ప్రజా దర్బారులో వచ్చిన ఫిర్యాదులకు 15 రోజుల్లో పరిష్కారం చూపాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక పంచాయతీరాజ్ అదేవిధంగా శుక్రవారం ప్రజా దర్బారు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజవర్గం వ్యాప్తంగా ప్రజలు నేరుగా ఎమ్మెల్యేకు అర్జీలు సమర్పించారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీకి కుటుంబ ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఊరందూరు సమీపంలో ఉన్న టిటిడి కళ్యాణ మండపాన్ని పునః ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంకు ఖాతాలనుంచి నగదును తస్కరించే ఫేక్ మెసెంజర్ల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తుడా చైర్మన్‌తో భేటీ అయిన సత్యవేడు ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి వివరించారు. నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు తుడా నిధులు కేటాయించాలని తుడ ఛైర్మన్‌ను కోరారు.

మర్యాదపూర్వకంగా కలిసిన చెర్లోపల్లి సర్పంచ్

తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి సర్పంచ్ చంద్ర తుడా చైర్మన్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పంచాయతీలో సమస్యల పరిష్కారం, పేరూరు హై వే నుండి చెర్లోపల్లి జంక్షన్ వరకు ఏర్పాటు చేస్తున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తుడా చైర్మన్ త్వరలోనే పంచాయతీలో పర్యటిస్తాననిస్తాని హామీ ఇవ్వడం జరిగింది.

చిన్నారులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట, రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతుల చిన్నారులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ రకాల కన్సెప్ట్‌తో ఉత్సాహంగా చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమం చైర్మన్ అండ్ కరస్పాండెంట్ అతాఉల్లా ఖాన్, ప్రిన్సిపాల్ షాహేర్ బాను, అకాడెమిక్ డైరెక్టర్ మొహమ్మద్ ఆరిఫా మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు స్కూల్ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

'పచ్చని గ్రామం పరిశుభ్రమైన గ్రామం'పై అవగాహన

ప్రజాశక్తి - రేణిగుంట : తిరుపతి జిల్లా, రేణిగుంట మండలంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, పరిశుభ్రమైన గ్రామం.. పచ్చని గ్రామం కార్యక్రమంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్ర అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సంఘమిత్రలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి, డిఆర్పి కిషోర్ కుమార్ అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రటరీ సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: పూలే ఆశయాల సాధనలో భాగం కావడమే వారికి నిజమైన నివాళి అని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పేర్కొన్నారు. పూలే 135 వ వర్ధంతి సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీలో శుక్రవారం జ్యోతిరావు పూలే వారి విగ్రహానికి మేయర్ నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి బస్టాండువద్ద మహాత్మ జ్యోతీరావు పూలే ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో పూలే 135వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు సీఎం కేశవులు, ప్రధాన కార్యదర్శి రావూరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మురగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ (టెక్నికల్ అండ్ హెచ్ఆర్ డి) కే. గురవయ్య పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు ఎన్. శోభా వాలెంటీనా జె. రమణా దేవి, ఉమాపతి, మురళి కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్ధన్ నాయుడు, జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ, జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రసాద్, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం): జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని, ఆయన వర్ధంతి సందర్భంగా తిరుపతి నగర పరిధిలోని బాలాజీ కాలనీ వద్ద ఉన్న విగ్రహానికి టీటీడీ బీసీ ఎంప్లాయిస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ గంగరాజ్ కుమార్, సంఘం అధ్యక్షులు పావులూరు రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పూలే వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)తో పూలే సతీమణి సావిత్రిబాయి చిత్ర పటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బండి శ్యాంసుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజనమ్మ, ఉపాధ్యాయునులు, విద్యార్థునులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సెనేట్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. విసి ఆచార్య టాటా నర్సింగరావు అతిథిగా హాజరై నివాళి అర్పించారు. యస్వీయు బహుజన ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి - రేణిగుంట : జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించిని రేణిగుంట బీసీ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలవెంకటాద్రి యాదవ్, టిడిపి నాయకులు నాగ ముని దేవల రమణ, నెల్లూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ జనోద్ధరణకు కృషి చేసిన తొలి మహాత్ముడు జ్యోతిబా పూలే అని టీడీపీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.ఎం.ఉమేష్ రావు కొనియాడారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని శుక్రవారం స్థానిక పూసల వీధిలో నిర్వహించారు. సత్యశోధక్ సమాజ్ పేరుతో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారనీ, మహిళలకు విద్య అవసరంపై సామాజిక ఉద్యమం చేపట్టారని గుర్తు చేశారు. పలువురికి బీసీ విభాగం నేతలు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - ఓజిలి : ఓజిలి మండలం, కారూరు వద్ద 2019లో జరిగిన హత్య కేసులో శుక్రవారం గూడూరు కోర్టు ముద్దాయికి జీవిత ఖైదు, రూ.5,000 జరిమానా విధించారు. కేసు వివరాల్లోకి వెళితే మోడిబోయిన వెంకటేశ్వర్లు తాగుడుకు బానిసయి కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసేవాడు. దీంతో తన భార్య, పిల్లలతో తండ్రి ఇనుగుంట శ్రీనివాసులు వద్దకు వెళ్లి 5 సంవత్సరాలుగా జీవనం గడుపుతోంది. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర్లు వారి వద్దకు వచ్చి భార్య, పిల్లలను పంపమని శ్రీనివాసులతో గొడవపడేవాడు. పంపకుంటే చంపుతానని బెదిరించేవాడు. ఈ క్రమంలో 2019 జూలై 24వ తేదీ భార్య, పిల్లలను పంపమని గొడవడి, పడుకునివున్న శ్రీనివాసులుపై గొడ్డలితో దాడిచేసి వెళ్లిపోయాడు. తీవ్ర గాయాలపాలైన శ్రీనివాసులు మృతిచెందగా, పోలీసులు కేసు నమోదు చేసి దార్యప్తు చేపట్టారు. నేరం రుజువు కావడంతో గూడూరు కోర్టు వెంకటేశ్వర్లుకు జీవిత ఖైదు, ఐదు వేల రూపాయలు జరిమానా విధించి తీర్పునిచ్చింది.

పోగొట్టుకున్న బ్యాగ్ భక్తుడికి అందజేత

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, శ్రీవారిమెట్టు వద్ద తెలంగాణకు చెందిన రవీందర్ రెడ్డి అనే భక్తుడు శ్రీవారిమెట్టు నుండి తిరుమలకు నడుచుకొని వెళ్ళుటకు అక్కడే ఉన్న లగేజీ కౌంటర్‌లో వాళ్ళు తెచ్చుకున్న బ్యాగ్‌ను ఉంచి తిరుమలకు బయలుదేరారు. ఆ సమయంలో లగేజీ కౌంటర్ బోర్డు వద్ద రూ.3275, సామ్ సంగ్ మొబైల్, క్రెడిట్, డెబిట్ కార్డ్స్, పవర్ బ్యాంకు, బ్లుటూత్ ఇయర్ బడ్స్ వున్న బ్యాగ్‌ను మరచిపోయి వెళ్లారు. సుమారు 100మెట్లు కొండపైకి ఎక్కిన అనంతరం వారు బ్యాగ్ మరచిపోయినట్లు గుర్తించి బ్యాగ్‌లో ఉన్న మొబైల్‌కు కాల్ చేయగా లగేజీ కౌంటర్‌లో విధులలో ఉన్న జమేదారు యం.చిరంజీవులు, కౌంటర్ దగ్గరే ఉందని చెప్పి వాటి వివరాలు అడిగి తెలుసుకొని ఆ భక్తుడికి అందజేయడం జరిగింది.

ముక్కంటికి విరాళాల వెల్లువ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక శ్రీకాళ హస్తీశ్వరాలయానికి శుక్రవారం పలువురు ప్రముఖులు ఆర్థిక విరాళాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన రాజేంద్రప్రసాద్, స్వరూప దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళంగా అందజేశారు. అదేవిధంగా చెన్నైకు చెందిన డాక్టర్ రాజకుమార్, రాజీ దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.75 వేలు, గోశాల సంరక్షణకు రూ. 10 వేలు అందించారు. ఈ సందర్భంగా దాతల కుటుంబాలకు ఆలయ అధికారులు స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION): PUTTUR
I.A.NO. 353/2025
O.S. No.59 OF 2008
P.Krishnaveni @ Latha...**Petitioner/Plaintiff**
Vs
N.Thirupalaiah & others
...**Respondent/Defendants**
NOTICE TO RESPONDENTS NO. 4 and 5
1. R4. Neelavathi, W/o Lokesh Babu Residing at Bakarapeta Village and Post, Chittoor District
2. R5. Jeevarathnam, W/o Reddappa Residing at Yerravaripalem village and Mandal, Chittoor District
Please take notice that the above case is posted for your appearance on 29.12.2025 before the Civil Judge (Senior Division) Puttur at 10.30 AM. Failure to appear on the said date by you, the matter will be decided on exparte.
// By Order //
Sri **M.MOHAN RAJU**, M.A., LL.B.,
Advocate, New Balaji Colony
Tirupati

మహా రాజ రాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : శ్రీకాళహస్తి
OS. NO: 147/2024
యాచమనేని సుభద్రమ్మ ...వాది
V/s
జాజాల రమేష్ బాబు ...ప్రతివాది
నోటీసు
పై దావా నందు పైన తెలిపిన వాది, ప్రతివాది పై పై దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా 16-12-2025 నకు వాయిదా ఉన్నది. కావున ఈ క్రింది తెలిపిన ప్రతివాది వారు సదరు తేదీన ఉదయం గం. 10.30 ని. లకు స్వయముగా గానీ వకీలు ద్వారా గానీ సదరు కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
రెస్పాండెంటు
జాజాల రమేష్ బాబు, S/o జె. ముని చంద్రయ్య, ఇమామ్ వీధి, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
యస్.గౌస్‌బాషా
న్యాయవాది, శ్రీకాళహస్తి

BEFORE THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY, AT: HAYATNAGAR
I.A. No. 360 OF 2024
IN
O.S. No. 263 OF 2024
BETWEEN:
Mrs. Abdul Shahanaj @ Sapura Begum & another
... Petitioners/Plaintiffs
AND
Mr. MD Abdul Hafeez & Others
...Respondents/Defendants
To,
Mr. Abdul Areef Baba, S/o. Late Mr. Abdul Rasheed, Age:- 46 years, Occ :- Self Employee, Resident of Door No. 19-4-3/14A1, Raja Reddy Colony, STV Nagar, Tirupati Andhra Pradesh.
Please take the notice in I.A. No. 360 OF 2024 in O.S. No. 263 OF 2024 filed by the Petitioners/Plaintiffs, Mrs. Abdul Shahanaj @ Sapura Begum & another before the Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy, at: Hayatnagar. You are hereby summoned to appear before this Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to this case. on 31 st December, 2025 i.e., **31-12-2025** at **10.30** A.M.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- P.H. PANNAGA SAI,
Advocate & Associates
24, 4-3-72/1/27, T.L. Kapadia Apts. Kandaswamy Lane, Sultan Bazar, Hyderabad-500 001 Ph. 9394554751